క్లుప్తంగా

క్రీడల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

అద్దంకి రూరల్: ఒంగోలు డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి ఇంటర్, పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 1500 మీటర్ల పరుగు పందెంలో డీ. మహేష్ ప్రథమ స్థానం, 800 మీ వీ. గోపాల్‌రెడ్డి ద్వితీయ స్థానం, హైజంప్‌లో బీ. వికాస్ ప్రథమ స్థానం, బ్యాట్మింటన్ సింగిల్స్ బీ. జీవన్‌కుమార్ ప్రథమస్థానం, జావ్లిన్‌త్రో పీ. పవన్‌కుమార్ ద్వితీయస్థానం, 400×100 రిలే పీ.పవన్, బీ. గోపాల్‌రెడ్డి, మహేష్, కెవీ సతీష్ ప్రథమస్థానంలో గెలుపొందారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ ఎవీ ప్రసాద్, హెచ్‌డీలు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

విజేతలకు బహుమతులు పంపిణీ


ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం బుల్స్ జట్టుతో నిర్వాహకులు

మేదరమెట్ల: రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీల విజేతలకు ఆదివారం అర్ధరాత్రి బహుమతులను అందజేశారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామ పరిధిలో గల భ్రమర టౌన్‌షిప్ ఆధ్వర్యంలో ఈనెల 6, 7, 8 తేదీల్లో పోటీలు నిర్వహించారు. ఆదివారం రాత్రి ప్రకాశం, రంగారెడ్డి మధ్య జరిగిన ఫైనల్స్‌లో ప్రకాశం జట్టు 12 పాయింట్ల తేడాతో విజయకేతన ఎగురువేసింది. మూడోస్థానంలో తూర్పుగోదావరి, నాలుగో స్థానంలో కృష్ణా జట్లు నిలిచాయి. ఈసందర్భంగా బహుమతులను శాప్‌నెట్‌చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య అందించారు. భ్రమర టౌషిప్ చైర్మన్ గల్లా రామచంద్రరావు ప్రథమ విజేత జట్టు కు రూ.2లక్షల విలువగల మ్యాట్‌ను అందచేయనున్నట్లు తెలిపారు.

మహిళా మార్ట్‌లతో ఆర్థికాభివృద్ధి


పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీవో నేతాజీ

చీరాల టౌన్: పొదుపు మహిళల ద్వారా నిర్వహించనున్న మహిళా మార్ట్‌ల ఏర్పాటుతో నాణ్యమైన వస్తువులు ప్రజలకు అందించడంతో పాటుగా పొదుపు మహిళలు ఆర్థిక వృద్ధి సాధిస్తారని ఎంపీడీవో కె.నేతాజీ అన్నారు. సోమవారం మండలంలోని ఈపురుపాలెం పంచాయతీలోని సిండికేట్ వీవర్స్ కాలనీ వద్ద వైఎస్సార్ కేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మహిళా మార్ట్ భవనం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళా మార్ట్ వలన గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంట్లో నిత్యావసర ఖర్చులు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌కేపీ ఏపీఎం సుబ్బారావు, ఏరియా కోఆర్డినేటర్ అంబేడ్కర్, పంచాయతీ కార్యదర్శి మహ్మద్‌గౌస్‌అలీ, పొదుపు సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమ నిర్మాణానికి విరాళం

మార్టూరు: అనాథ ఆశ్రమ నూతన స్వంత భవన నిర్మాణానికి దాతలు సోమవారం రూ.25 వేలు విరాళం అందజేశారు. మార్టూరుకు చెందిన షేక్ కబీర్ బాషా, నూర్జహాన్ దంపతులు గతంలో ఆశ్రమ భవన నిర్మాణానికి రూ.70 వేలు ఆర్థిక సహాయం చేశారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వీరి కుమారుడు షాజిద్ సోమవారం తల్లిదండ్రులతో కలిసి ఆశ్రమ నిర్వాహకుడు గుంటుపల్లి చందుకు విరాళం అందజేశారు.

విద్యుదాఘాతంతో వృద్ధురాలికి తీవ్రగాయాలు

మార్టూరు: విద్యుదాఘాగానికి గురై ఓవృద్ధురాలు తీవ్రంగా గాయపడిన ఘటన మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన బొప్పూడి ఆదెమ్మ తన ఇంటిపై ఆరబెట్టిన బట్టలను తీస్తుండగా ఇంటికి ఆనుకొని వెళ్తున్న విద్యుత్ లైన్ తీగ చేతికి తగలడంతో పెద్దగా కేకలు వేస్తూ అక్కడికక్కడే విద్యుత్ షాక్‌కు గురై పడిపోయింది. గమనించిన స్థానికులు గుంటూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

చారిత్రాత్మక పాదయాత్రకు నాలుగేళ్లు


అద్దంకి: వైఎస్సార్ విగ్రహం వద్ద కృష్ణచైతన్య, నాయకులు


చీరాలలో కేక్ కట్ చేస్తున్న కరణం వెంకటేష్, నాయకులు


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సునీత


మాట్లాడుతున్న పర్చూరు నియోజకవర్గ పరిశీలకుడు రవిబాబు

- సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజానంకల్ప యాత్రకు నాలుగేళ్లు
- నంబరాలు జరుపుకున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అద్దంకి రూరల్/జే.పంగులూరు/మేదరమెట్ల/బల్లికురవ: ప్రజా సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. జగనన్న ప్రజాసంకల్ప యాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కృష్ణచైతన్య సోమవారం స్థానిక 20 వార్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న సీఎం నవరత్నాల ద్వారా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. పాదయాత్ర ఒక చరిత్ర అన్నారు. ముఖ్యమంత్రి జగనన్నకు ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ప్రతిపక్షాలకు నిద్ర పట్టడంలేదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలలో ఆదరణ కోసం ఖర్మలు, బాదుడు వంటి కామెడీ పేర్లతో సభలు నిర్వహించి మనుషుల ప్రాణాలను బలితీసుకుంటున్నారని విమర్శించారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా చూసుకోవటానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ దేసుప ద్మేష్, అనంతలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఎంపీపీలు, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు వార్డు ఇన్‌చార్జులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

మండల కేంద్రం కొరిశపాడులో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్ విజయకుమార్ మండల నాయకులతో కలసి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో సాధినేని మస్తాన్‌రావు, బలిమూరి నాగరాజు, సాధినేని శ్రీనివాసరావు, గుండపనేని ఆనంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవరత్నాలతో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించారని మండల పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బల్లికురవలో దివంగత రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి, కేవీపాలెం సొసైటీ అధ్యక్షుడుర్శి రామకృష్ణారావు, స్థాక నేతలు చింతల శ్రీనివాసరావు, పావులూరి చందు ఏల్చూరి హరిబాబు, మాదాల శివన్నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర దేశంలోనే మైలు రాయి అని ఎంపీపీ తేళ్ల నాగమ్మ, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో ప్రజా సంకల్పయాత్ర ముగిసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు పూసల గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాంబశివరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ జంపాని రవిబాబు, మండల బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు బుజ్జి, నాయకులు వెంకట్రావు, నాగేశ్వరావు, సురేష్, రైతు సంఘం నాయకులు రామాంజినేయులు, శ్రీనివాసరావు, గోపాల్‌రెడ్డి, ఆదిరెడ్డి, రామారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పక్షపాతం లేకుండా సంక్షేమ పథకాలు..

పర్చూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత దక్కుతుందని నియోజకవర్గ పరిశీలకుడు చుండూరి రవిబాబు అన్నారు. సోమవారం ప్రజాసంకల్పయాత్ర పూర్తయి నాలుగేళ్లు అయిన సందర్భంగా బొమ్మల సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం, పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో 3648 కిలో మీటర్లు పాదయాత్ర చేసి బడుగు బలహీన వర్గాల సమస్యల తెలుసుకొని 2019లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. సీఎం వైఎస్ జగన్ కష్టాలు భరించి, కార్యకర్తలకు ఫలాలను ఇచ్చారన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం, పేదవారిని ఆదుకునే మనస్తత్వం ఆమంచి కృష్ణమోహన్‌కే సాధ్యం అన్నారు. గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడమే కాక ఆమంచి కృష్ణమోహన్ పార్టీని బలోపేతం చేస్తారన్నారు. కార్యక్రమానికి పర్చూరు మండల కన్వీనరు కఠారి అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, ఇంకొల్లు మండల కన్వీనరు బండారు ప్రభాకరరావు, మార్టూరు మండల కన్వీనరు పఠాన్ కాలేషావలి, కారంచేడు మండల కన్వీనరు దండా చౌదరి, యద్దనపూడి మండల కన్వీనరు వెంకటప్పయ్య, కారంచేడు జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ, మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, మాజీ చీరాల ఏఎంసీ చైర్మన్ గ్రెగోరీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పర్చూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు


కొరిశపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు

జగన్‌తోనే ప్రజా సంక్షేమం..

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

చీరాల/వేటపాలెం: తెలుగు రాష్ట్రాల్లో ఎందరో సీఎంలు ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉండి ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నాలుగేళ్లలో అమలుచేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి చేపట్టి ప్రజాసంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి ర్యాలీగా వచ్చి గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి క్రేన్ సాయంతో పూలదండలు వేసి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో కూడా నవరత్నాల్లోని పథకాలన్నీ చిత్తశుద్ధితో కృషి చేసి పేదల పక్షపాతిగా గుర్తింపు పొందారన్నారు. రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ పార్టీకి అండగా సీఎం జగన్‌కు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు జైసన్‌బాబు, రామసుబ్బులు, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటరావు, స్వాతి, లలిత, సుబ్బయ్య, అనీల్, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయాల కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు మాట తప్పాడు...
జగన్ మాట నిలబెట్టుకున్నాడు

చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాలకు, రైతులకు రుణమాఫీ చేస్తానని, అధికారంలోకి వచ్చేందుకు అనేక అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఎమ్మెల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. సునీత ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప యాత్ర నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పోతుల సునీత మాట్లాడుతూ సీఎం జగన్ మహిళలకు 50 శాతం నుంచి 70 శాతం వరకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా చేయూతనిస్తున్నారు. మహిళలకు వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూతనిచ్చే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు, ఓసీలలో పేదవర్గంలోని మహిళలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాలేటినగర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న బీరక సురేంద్ర

వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ పాలేటినగర్‌లో ప్రజాసంకల్ప పాదయాత్ర నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా దేవాంగ కార్పొరేషన్ బీరక సురేంద్ర ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, 70 మంది ఎస్టీ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బులసల రామలక్ష్మి, బండ్ల విజయ, గుత్తి రాధ, బండ్ల బాబు, బీరక సురేష్, దోగుపర్తి జయరాం, దేవన సుబ్బారావు, దంతం నాగ, పింజల చరణ్, వెంకట సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

చినగంజాంలో..

చినగంజాం: మండల కేంద్రమైన చినగంజాంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసంకల్ప యాత్ర పూర్తయిన సందర్భంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు టీ శ్రీనివాసరావు, కే కోదండ రామిరెడ్డి, ఏఈపీఆర్ దాసు, ఏపీఎం అంజిబాబు, గోపాల కృష్ణమూర్తిసాయి తదితరులు పాల్గొన్నారు.


చినగంజాంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


పర్చూరు: సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


ముప్పవరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


బల్లికురవలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ

నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేస్తాం


ఆమంచికి పుష్పగుచ్ఛం ఇస్తున్న వైస్ ఎంపీపీ సుబ్బారావు, నాయకులు


ఆమంచిని కలిసిన ఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు

- నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

కారంచేడు/మార్టూరు/చినగంజాం: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజయం కోసం మనందరం కలసికట్టుగా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఆయన వేటపాలెం మండలంలోని పందిళ్లపల్లి తన స్వగృహంలో కార్యకర్తలతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి కలసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గోగినేని బుల్లెబ్బాయి, చిరుమల సామ్యేలు కార్యకర్తలు కలిసారు. కారంచేడుకు మాజీ సర్పంచ్ దగ్గుబాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దగ్గుబాటి మస్తాన్, దగ్గుబాటి చినమస్తాన్, జాగర్లమూడి చౌదరి, పావులూరి శ్రీనివాసరావు, ఎస్ కాలేషా, గర్నెపూడి ప్రసాద్, స్వర్ణ శ్రీనివాసరావు, ఏసుబాబు, ఫణీంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఆమంచిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యూత్ ఫోర్స్, కార్యకర్తలు, వలంటీర్‌లు, అభిమానులు ఆమంచిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీ సురేష్, జే ఇస్రాయేలు, వలంటీర్ డీ కొర్నేలు, పీ నాని తదితరులు పాల్గొన్నారు. ఆమంచి కృష్ణమోహన్‌ను మార్టూరుకు చెందిన గన్నవరం బుడే ఆయన అనుచరులు ఖాశిం, ఖాజావలి, ఖాదర్ మస్తాన్, మండల నాయకుడు కాకోలు వెంకటేశ్వర్లుతో కలిసి కృష్ణమోహన్‌కు పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ద్రోణాదుల మైనార్టీ నాయకులు పఠాన్ బుజ్జి, షేక్ మస్తాన్, మున్నీర్ తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఆమంచి కృష్ణమోహన్‌ను వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మలపెంట శ్రీనివాసరావు సోమవారం కలిసారు. ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆమంచికి తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని రామకోటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు టీఎస్సార్ ఆంజనేయులు, సీతారామయ్య, వెంకటస్వామి, పీ లక్ష్మీనారాయణ, ఆమంచి వెంకట సుబ్బారావు, టీ శ్రీనివాసరావు తదితరులున్నారు.

ప్రతి గడపలో ఆనందం కనపడుతోంది

- నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ప్రతి గడపలో లబ్ధిదారుల మోముల్లో ఆనందం కనబడుతోందని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వెంకటేష్ అన్నారు. సోమవారం రాత్రి చీరాల పట్టణంలోని 10వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వార్డులోని ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా పని చేయాలన్నారు. అనంతరం వార్డులోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి లబ్ధిపొందిన కరపత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ ఐసయ్య, 10వ వార్డు కౌన్సిలర్ గోలి స్వాతి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు జైసన్‌బాబు, రామసుబ్బులు, కౌన్సిలర్లు మల్లెల లలిత, సూరగాని లక్ష్మి, మించాల సాంబశివరావు, పి.సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, గోలి జగదీష్, ఆర్‌బీకేల చైర్మన్లు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న వెంకటేష్

అభివృద్ధి పనుల పరిశీలన


టీటీడీ కల్యాణ మండపాన్ని పరిశీలిస్తున్న వైవీ భద్రారెడ్డి

మేదరమెట్ల: పలు అభివృద్ధి పనులను మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీభద్రారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామంలో ఈనెల 13వ తేదీన పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారని చెప్పారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తన సోదరుడు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సహకారంతో గ్రామంలో కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన టీటీడీ కల్యాణ మండపం, ప్రభుత్వ అసుపత్రి భవనం, గ్రామ సెంటరులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, మేదరమెట్ల–దైవాలరావూరు రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయనున్నారని చెప్పారు. దీంతో పాటు గ్రామంలోని ప్రజానీకానికి దాహాన్ని తీర్చేందుకు గాను ఇంటింటికీ కుళాయి పథకం కార్యక్రమాలను ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం టీటీడీ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, శీతారామిరెడ్డి, అనమనమూరు సర్పంచ్ జంపు హరిబాబు, ఈదా శ్రీనివాసరెడ్డి, బొనిగల మధు, శ్రీను, తదితరులు ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం


బాధితురాలికి నగదు అందిస్తున్న సంఘం నాయకులు

వేటపాలెం: దేవాంగపురికి చెందిన రెండు కుటుంబాలకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోగా వారికి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద చేనేత కుటుంబాలకు చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు, సజ్జా అయ్యప్పలకు సంక్షేమ సంఘం తరపున ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.10 వేలు అర్థిక సాయం అందించామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కర్ణ లక్షారావు, ప్రధాన కార్యదర్శి గుత్తి విశ్వేశ్వరరావు, కోశాధికారి సజ్జా కోటిలింగం, బండ్ల బాబు, ఏరాజు అర్జున్‌బాబు, బుసం శ్రీనివాసరావు, ఆదిశేషు చల్లా విజయ్, నాసిక జగన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మార్టూరు: జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. ఈఘటన మార్టూరులో జరిగింది. 108 నాగేశ్వరమ్మ అందించిన వివరాలు మేరకు.. రాజుగారిపాలెం గ్రామానికి చెందిన వెంకటస్వామి ద్విచక్రవాహనంపై పాలు తీసుకొని సర్వీసు రోడ్డులో మార్టూరు వస్తున్నాడు. మార్టూరుకు చెందిన రామారావు అమరావతి నూలుమిల్లుకు వెళ్లడం కోసం స్థానిక హీరో షోరూం దగ్గర హైవే నుంచి సర్వీసు రోడ్డులోకి నడిచి వస్తున్నాడు. ఈ క్రమంలో వెంకటస్వామి వాహనం రామారావును ఢీకొట్టడంతో ఇద్దరు రోడ్డుపై పడి గాయపడ్డారు. ప్రమాదంలో రామారావు కుడి కాలు విరిగినట్లు సిబ్బంది తెలిపారు. రెండు కాళ్లకు రక్తగాయాలైన వెంకట స్వామి స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా రామారావును 108 సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


కొమ్మినేనివారిపాలెంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న చైతన్య

బల్లికురవ: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో సోమవారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చైతన్య పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసేందుకు జగనన్న పాలనలో ఎన్నో సంస్కరణలు పెట్టారని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏ పని కావాలన్నా నాయకుల చుట్టూ తిరగాల్సివచ్చేదని నేడు వలంటీర్ సచివాలయ వ్యవస్థతో పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఏ ప్రభుత్వం వల్ల మేలు జరిగిందో ప్రజలు తెలుసుకుని జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్‌కృష్ణ, మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ చింతల అంజలి శ్రీనివాస్, సర్పంచ్ యర్రా శాంతమ్మ, సొసైటీ అధ్యక్షులు దర్శి రామకృష్ణారావు, ఆదినారాయణ, శ్రీరామ్మూర్తి, బోగినేని వేణు, రామాంజనేయులు, వీరాంజనేయులు, సెక్రటరీ పీఏఆర్ ఖాన్ పాల్గొన్నారు.